| 80. అబస[1] | సూరతు అబస | 80 سُورَةُ عَبَسَ مَكِّيَّةٌ |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ○ |
| 1 (ప్రవక్త) నుదురు చిట్లించాడు, ముఖం త్రిప్పుకున్నాడు – | అబస వ తవల్లా (1) | عَبَسَ وَتَوَلَّىٰٓ ① |
| 2 తన వద్దకు ఒక అంధుడు వచ్చి నంత మాత్రానికే. | అన్ జాఅహుల్ అఅ్మా (2) | أَن جَآءَهُ ٱلۡأَعۡمَىٰ ② |
| 3 (ఓ ప్రవక్తా!) నీకేం తెలుసు, బహుశా అతను తనను సంస్క రించుకుంటాడేమో!? | వమా యుద్రీక లఅల్లహూ యజ్జక్కా (3) | وَمَا يُدۡرِيكَ لَعَلَّهُۥ يَزَّكَّىٰٓ ③ |
| 4 లేదా ఉపదేశం వింటాడేమో! ఉపదేశం అతనికి ప్రయోజనకరం అవుతుందేమో!! | అవ్ యజ్జక్కరు ఫ తన్ఫఅహు జ్జిక్రా (4) | أَوۡ يَذَّكَّرُ فَتَنفَعَهُ ٱلذِّكۡرَىٰٓ ④ |

*1. ఈ సూరా అవతరణ వెనుక గల సందర్భంపై పండితులందరి మధ్యా ఏకాభిప్రాయం ఉంది. ప్రవక్త ప్రియసహచరులైన హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమ్మె మక్తూమ్ నేపథ్యంలో ఇది అవతరించింది. ఈయన అంధులు. ఒకసారి – దైవప్రవక్త ఖురైషు ప్రముఖులతో చర్చలు జరుపుతుండగా ఇబ్నె ఉమ్మె మక్తూమ్ అకస్మాత్తుగా వచ్చి ఏదో ధర్మసందేహం వెలిబుచ్చబోయారు. చర్చల్లో అంతరాయం కలిగినందుకు దైవప్రవక్త (సఅసం) వారి ముఖారవిందంపై కించిత్ అసహనం తొంగిచూసింది. ఈ ధోరణి అల్లాహ్‌కు నచ్చ లేదు. అందువల్ల దైవప్రవక్త (స)కు మందలింపుగా ఈ ఆయతులు అవతరించాయి.*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 5 ఎవడయితే నిర్లక్ష్యం చేస్తున్నాడో | అమ్మా మని స్తగ్‌నా (5) | أَمَّا مَنِ اسْتَغْنَىٰ ۝٥ |
| 6 అతనిపై నువ్వు ఎంతో శ్రద్ధ చూపుతున్నావు. | ఫ అన్‌త లహూ తసద్దా (6) | فَأَنتَ لَهُ تَصَدَّىٰ ۝٦ |
| 7 వాడు గనక దిద్దుబాటు చేసుకోకపోతే, ఆ నింద నీపై లేదుకదా! | వమా అలైక అల్లా యజ్జక్కా (7) | وَمَا عَلَيْكَ أَلَّا يَزَّكَّىٰ ۝٧ |
| 8 మరెవరయితే నీ దగ్గరకు(శ్రద్ధగా) పరుగెత్తుకుంటూ వస్తున్నాడో, | వ అమ్మా మన్ జాఅక యస్‌అ (8) | وَأَمَّا مَن جَاءَكَ يَسْعَىٰ ۝٨ |
| 9 దైవభీతి (కూడా) కలిగి ఉన్నాడో, | వ హువ యఖ్‌షా(9) | وَهُوَ يَخْشَىٰ ۝٩ |
| 10 అతని పట్లేమో నువ్వు అశ్రద్ధ వహిస్తున్నావు. | ఫ అన్‌త అన్‌హు తలహ్హా (10) | فَأَنتَ عَنْهُ تَلَهَّىٰ ۝١٠ |
| 11 ఇది సరైనదికాదు. ఈ ఖుర్‌ఆను మాత్రం హితబోధ నిమిత్తమే ఉన్నది. | కల్లా ఇన్నహా తజ్కిరహ్ (11) | كَلَّا إِنَّهَا تَذْكِرَةٌ ۝١١ |
| 12 కాబట్టి, కోరినవారు దీని ద్వారా హితబోధను గ్రహించవచ్చు. | ఫ మన్ షాఅ జకరహ్(12) | فَمَن شَاءَ ذَكَرَهُ ۝١٢ |
| 13 అది గౌరవప్రదమైన సహీఫాల్లో (లిఖితమై) ఉన్నది. | ఫీ స్సుహుఫిమ్ ముకర్రమహ్ (13) | فِي صُحُفٍ مُّكَرَّمَةٍ ۝١٣ |
| 14 అవి మహోన్నతమైనవి, పవిత్రమైనవీను. | మర్‌ఫూఅతిమ్ ముతహ్హరహ్ (14) | مَّرْفُوعَةٍ مُّطَهَّرَةٍ ۝١٤ |
| 15 అది లేఖకుల (దైవదూతల) చేతుల్లో ఉంది. | బి ఐదీ సఫరహ్ (15) | بِأَيْدِي سَفَرَةٍ ۝١٥ |
| 16 (వారు) మహిమాన్వితులు, మంచివారు కూడాను. | కిరామిమ్ బరరహ్ (16) | كِرَامٍ بَرَرَةٍ ۝١٦ |
| 17 మనిషి నాశనంగాను! ఎటువంటి కృతఘ్నుడు వాడు?! | ఖుతిలల్ ఇన్‌సాను మా అక్‌ఫరహ్ (17) | قُتِلَ الْإِنسَانُ مَا أَكْفَرَهُ ۝١٧ |
| 18 (అల్లాహ్) వాణ్ణి దేంతో పుట్టించాడు? | మిన్ అయ్యి షైఇన్ ఖలకహ్ (18) | مِنْ أَيِّ شَيْءٍ خَلَقَهُ ۝١٨ |
| 19 ఒక్క వీర్య బిందువుతో(నే కదా!) | మిన్ నుత్ఫతిన్ ఖలకహూ ఫ | مِن نُّطْفَةٍ خَلَقَهُ فَقَدَّرَهُ ۝١٩ |

| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
|---|---|---|---|
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూఁ...అగ్గూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| పుట్టించాడు! మరి అతనికి (కావలసినవి) తగురీతిలో ఉండేలా నిర్ధారించాడు. | కద్దరహ్ (19) | |
| 20 ఆపైన అతని కొరకు మార్గాన్ని సులభతరం చేశాడు. | థుమ్మ స్సబీల యస్సరహ్ (20) | ثُمَّ السَّبِيلَ يَسَّرَهُ ﴿٢٠﴾ |
| 21 అటుపిమ్మట అతనికి చావు నిచ్చాడు. ఆ తరువాత అతన్ని సమాధిలోనికి చేర్చాడు. | థుమ్మ అమాతహూ ఫ అఖ్బరహ్ (21) | ثُمَّ أَمَاتَهُ فَأَقْبَرَهُ ﴿٢١﴾ |
| 22 మరి తాను కోరినప్పుడు అతన్ని బ్రతికించి లేపుతాడు. | థుమ్మ ఇజా షాఅ అన్‌షరహ్ (22) | ثُمَّ إِذَا شَاءَ أَنشَرَهُ ﴿٢٢﴾ |
| 23 ఎంతమాత్రం కాదు. అసలతను ఇంతవరకూ దైవాజ్ఞలను నెరవేర్చ నేలేదు. | కల్లా లమ్మా యఖ్‌ద్వి మా అమరహ్ (23) | كَلَّا لَمَّا يَقْضِ مَا أَمَرَهُ ﴿٢٣﴾ |
| 24 అయితే ఈ మనిషి తాను తినే ఆహారాన్ని కూడా కాస్త చూడాలి. | ఫల్ యన్‌జ్యురిల్ ఇన్‌సాను ఇలా త్వఆమిహ్ (24) | فَلْيَنظُرِ الْإِنسَانُ إِلَىٰ طَعَامِهِ ﴿٢٤﴾ |
| 25 మేము పుష్కలంగా నీటిని కురిపించాము. | అన్నా స్వబబ్‌నల్ మాఅ స్వబ్బా (25) | أَنَّا صَبَبْنَا الْمَاءَ صَبًّا ﴿٢٥﴾ |
| 26 మరి నేలను అద్భుతమైన రీతిలో చీల్చాము. | థుమ్మ షఖఖ్‌నల్ అర్ద్వ షఖ్ఖా (26) | ثُمَّ شَقَقْنَا الْأَرْضَ شَقًّا ﴿٢٦﴾ |
| 27మరి అందులో ఆహార ధాన్యాన్ని ఉత్పన్నం చేశాము. | ఫ అమ్‌బత్‌నా ఫీహా హబ్బా (27) | فَأَنبَتْنَا فِيهَا حَبًّا ﴿٢٧﴾ |
| 28 ద్రాక్షపండ్లను, కూరగాయలను, | వ ఇనబౌఁ వ ఖద్‌బా (28) | وَعِنَبًا وَقَضْبًا ﴿٢٨﴾ |
| 29 జైతూను (ఆలివ్), ఖర్జూర పండ్లను (పండించాము). | వ జైతూనౌఁ వ నఖ్లా (29) | وَزَيْتُونًا وَنَخْلًا ﴿٢٩﴾ |
| 30 దట్టమైన తోటలను, | వ హదాఇఖ గుల్‌బా (30) | وَحَدَائِقَ غُلْبًا ﴿٣٠﴾ |

https://teluguislam.net/quran/

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / ఱ | ఱ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి. మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 31 పండ్లు ఫలాలను, పచ్చిక బయళ్ళను (కూడా పండించాము). | వ ఫాకిహతౌఁ వ అబ్బా (31) | وَّفَاكِهَةً وَّاَبًّا ﴿٣١﴾ |
| 32 ఇదంతా మీకోసం, మీ పశువుల ప్రయోజనార్థం (చేశాము). | మతాఅల్ ల్లకుమ్ వ లి అన్ఆమికుమ్ (32) | مَّتَاعًا لَّكُمْ وَلِاَنْعَامِكُمْ ﴿٣٢﴾ |
| 33 (గూబ గుయ్యిమనిపించే) గావు కేక (అంటే ప్రళయం) వచ్చినప్పుడు.... | ఫ ఇజా జాఅతి స్సాఖ్ఖహ్(33) | فَاِذَا جَآءَتِ الصَّآخَّةُ ﴿٣٣﴾ |
| 34 ఆ రోజు మనిషి తన (స్వంత) సోదరుని నుండి పారిపోతాడు. | యౌమ యఫిర్రుల్ మర్ఉ మిన్ అఖీహ్ (34) | يَوْمَ يَفِرُّ الْمَرْءُ مِنْ اَخِيْهِ ﴿٣٤﴾ |
| 35 తన తల్లి నుండి, తండ్రి నుండి, | వ ఉమ్మిహీ వ అబీహ్ (35) | وَاُمِّهٖ وَاَبِيْهِ ﴿٣٥﴾ |
| 36 తన భార్య నుండి, తన పిల్లల నుండి (పారిపోతాడు). | వ స్వాహిబతిహీ వ బనీహ్ (36) | وَصَاحِبَتِهٖ وَبَنِيْهِ ﴿٣٦﴾ |
| 37 ఆ రోజు ప్రతి ఒక్కరికీ తన సంగతి చూసుకోవటంతోనే సరిపోతుంది. | లి కుల్లి మ్రిఇమ్ మిన్హుమ్ యౌమఇజిన్ఁ షఅ్నుయ్ఁ యుగ్నీహ్ (37) | لِكُلِّ امْرِئٍ مِّنْهُمْ يَوْمَئِذٍ شَاْنٌ يُّغْنِيْهِ ﴿٣٧﴾ |
| 38 ఆ రోజు ఎన్నో ముఖాలు వెలిగి పోతుంటాయి. | వుజూహుయ్ఁ యౌమఇజిమ్ ముస్ఫిరహ్ (38) | وُجُوْهٌ يَّوْمَئِذٍ مُّسْفِرَةٌ ﴿٣٨﴾ |
| 39 (తమకు వినిపించబడిన శుభ వార్తపై) నవ్వులు చిందిస్తూ, ఆనందంలో తేలియాడుతూ ఉంటాయి. | ద్వాహికతుమ్ ముస్తబ్షిరహ్ (39) | ضَاحِكَةٌ مُّسْتَبْشِرَةٌ ﴿٣٩﴾ |
| 40 మరెన్నో ముఖాలు ఆనాడు దుమ్ము కొట్టుకుని ఉంటాయి. | వ వుజూహుయ్ఁ యౌమఇజిన్ అలైహా గబరహ్ (40) | وَوُجُوْهٌ يَّوْمَئِذٍ عَلَيْهَا غَبَرَةٌ ﴿٤٠﴾ |
| 41 వాటిపై నలుపు ఆవరించి ఉంటుంది. | తర్హకుహా ఖతరహ్ (41) | تَرْهَقُهَا قَتَرَةٌ ﴿٤١﴾ |
| 42 వారే అవిశ్వాసులు, దుర్జనులు. | ఉలాఇక హుముల్ కఫరతుల్ ఫజరహ్ (42) | اُولٰٓئِكَ هُمُ الْكَفَرَةُ الْفَجَرَةُ ﴿٤٢﴾ |